# కోయిల కూసినా కోయని పాడినా

## (భావ గీతం)

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

కోయిల కూసినా కోయని పాడినా

తెలుసు కోలేని వాడు మనిషేనా

మనిషేనా !

కోయిల కూసినా !

ఘుమ ఘుమ లాడింది కొమ్మ మీది పూవూ

గుస గుస లాడింది గుండె లోని వలపూ (2)

విసిరినా కసిరినా(2)

చెదరిపోని మనసూ ఒక మనసేనా (2)

మనసేనా !

కోయిల కూసినా కోయని పాడినా !

తళ తళ మెరిసింది చూపు లోని వాడి

తహ తహ లాడింది తనువు లోని వేడి(2)

తలచినా పిలచినా (2)

అలసిపోని మనసూ ఒక మనసేనా(2)

మనసేనా !

కోయిల కూసినా కోయని పాడినా

తెలుసు కోలేని వాడు మనిషైనా

మనిషేనా !

కోయిల కూసినా !